సాక్షి
హనుమకొండ
ఆదివారం । 16 ఏప్రిల్ । 2023



హక్కుల పరిరక్షణ కోసం పోరాడాలి

హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం కార్మికులు పోరాడాలని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు సాధినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. - 8లో ▸



అథ్లెటిక్స్ పోటీలు షురూ..

ఫైన్ 9వ తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ కప్, అండర్-20 జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. - 10లో ▸

గరిష్టం/కనిష్టం
$41^0 / 25^0$

వాతావరణం

జిల్లాలో వాతావరణం చాలా వేడిగా ఉంటుంది. ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది. సాయంత్రం, రాత్రి ఉక్కపోతగా ఉంటుంది.



కదం తొక్కిన నిరుద్యోగ యువత

ఉత్సాహంగా బీజేపీ నిరుద్యోగ మార్చ్

- ఉమ్మడి జిల్లానుంచి తరలివచ్చిన నిరుద్యోగులు, పార్టీ శ్రేణులు
- కేయూ క్రాస్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు వేలాదిమందితో ర్యాలీ
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, నాయకులతో కలిసి నడిచిన యువత
- కేటీఆర్ రాజీనామా చేయాలని దారి పొడవునా హోరెత్తిన నినాదాలు



ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న బండి సంజయ్, పక్కన లక్ష్మణ్, ఈటల రాజేందర్, రావు పద్మ, ధర్మారావు తదితరులు



కేయూనుంచి అంబేడ్కర్ జంక్షన్ వరకు సాగుతున్న మార్చ్‌లో పాల్గొన్న నిరుద్యోగులు, పార్టీ శ్రేణులు

హన్మకొండ: నిరుద్యోగ యువత కదం తొక్కింది. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీని నిరసిస్తూ, నిరుద్యోగులకు భరోసా కల్పించేందుకు బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగ మార్చ్ శనివారం సాయంత్రం హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ కూడలి నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు సాగింది. ఉమ్మడి వరంగల్ జిల్లానుంచి నిరుద్యోగులు, పార్టీ శ్రేణులు తరలివచ్చారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కోవ లక్ష్మణ్, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, ఎన్‌వీఎస్ ప్రభాకర్ తోపాటు రాష్ట్ర, జిల్లా నాయకులతో కలిసి మార్చ్ (ర్యాలీ)లో పాల్గొన్నారు. ర్యాలీ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమవుతుందని నిర్వాహకులు ప్రకటించారు. కానీ బండి సంజయ్ సాయంత్రం 5.40గంటలకు చేరుకోవడంతో గంటన్నర ఆలస్యంగా ర్యాలీ ప్రారంభమైంది. డప్పు చప్పుళ్లు, నృత్యాలతో కేయూ కూడలినుంచి ర్యాలీ ముందుకు కదిలింది. టీఎస్‌పీఎస్సీ పరీక్ష ప్రశ్నపత్రాల లీకేజీకి కారణమైన మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని, పరీక్షకు హాజరైన నిరుద్యోగులందరికీ రూ.లక్ష చొప్పున పరిహారం ఇవ్వాలని, సిట్ కాదు.. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని దారి పొడుగునా నినాదాలు చేశారు. ర్యాలీలో బండి సంజయ్ పక్కన నడిచేందుకు యువత పోటీ పడింది. రాత్రి ఏడు గంటలకు అంబేడ్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ చేరుకుంది. అంబేడ్కర్ విగ్రహానికి నేతలు పూలమాల వేశారు. కార్యకర్తలు, నిరుద్యోగుల రాకతో జంక్షన్ జనసంద్రమైంది. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన వేదికపైనుంచి బండి సంజయ్ కుమార్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు కోవ లక్ష్మణ్ ప్రసంగించారు. చివరకు కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులను ప్రత్యేకంగా పిలిచిన బండి సంజయ్.. వారిని పరిచయం చేశారు. 'తెలంగాణ సింగమలై.. బండి సంజయ్'అంటూ బండి సంజయ్‌తోపాటు ఈటల రాజేందర్‌ను భుజాలపై ఎత్తుకున్నారు. పదే పదే వారించడంతో వారిని కిందికి దింపారు. నిరుద్యోగ మార్చ్ విజయవంతం కావడంతో బీజేపీ వర్గాల్లో నూతనోత్సాహం నెలకొంది. కార్యక్రమంలో పార్టీ హనుమకొండ, వరంగల్, జనగామ, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల అధ్యక్షులు రావు పద్మ, కొండేటి శ్రీధర్, ఆరుట్ల దశమంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, యుగదీశ్వర్, రాంచందర్‌రావు, జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు గరికపాటి మోహన్‌రావు, బంగారు శృతి. కాసం వెంకటేశ్వర్లు, గుండె విజయ రామారావు, ఆకుల విజయ, భానుప్రకాష్, దరువు ఎల్లయ్య, హుస్సేన్ నాయక్, వి.మురళీధర్ గౌడ్, ఉదయ్ ప్రతాప్, ప్రభాకర్ రెడ్డి, కట్ట సుధాకర్, ఏనుగుల రాకేష్ రెడ్డి, చందుపట్ల కీర్తిరెడ్డి, మార్తినేని ధర్మారావు, చాడ శ్రీనివాస్‌రెడ్డి, గురుమూర్తి, శివకుమార్, రావుల కిషన్, దేశిని సదానందం, కొండి జితేందర్ రెడ్డితోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రదర్శనలో డోలు కళాకారులు



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న బండి..



బ్యానర్‌తో ర్యాలీ ముందుభాగంలో కార్యకర్తలు



ప్లకార్డు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఆకట్టుకున్న నాయకుల ప్రసంగాలు

బండి సంజయ్ ప్రసంగం అంతా సీఎం కేసీఆర్, కేటీఆర్ లక్ష్యంగా సాగింది. కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసేదాకా పోరాడుతామని ప్రకటించారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీతో నష్టపోయిన వారికి రూ.లక్ష పరిహారం ఇవ్వాలని పదేపదే డిమాండ్ చేయడం.. తమ పార్టీ అండగా ఉంటుందని చెబుతూ నిరుద్యోగులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఈటల రాజేందర్ తన ప్రసంగం చాలావరకు పోలీసుల టార్గెట్‌గా సాగింది. ఏయే పోలీస్‌స్టేషన్‌లో ఎవరెవరు ఏమి మాట్లాడుతున్నారో... ఎవరు బానిసలుగా పనిచేస్తున్నారో రికార్డు చేస్తున్నామని.. వచ్చేది బీజేపీ ప్రభుత్వమని, వడ్డీతో సహా వారి సంగతి చూసుకుంటామంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.



భారీ బందోబస్తు

వరంగల్ క్రైం: నిరుద్యోగ మార్చ్‌కి భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం డీసీపీలు కర్ణాకర్, మురళీధర్, సీతారాం, అదనపు డీసీపీల తోపాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, సుమారు 700 మంది సిబ్బంది పాల్గొన్నారు. కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ నుంచి అంబేడ్కర్ జంక్షన్ వరకు అడుగడుగునా బందోబస్తు నిర్వహించారు. ఆ రోడ్డుపై ఎటువంటి వాహనాలు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కమిషనర్ కార్యాలయం ముందు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మూడంచల పద్ధతిలో భద్రత ఏర్పాటు చేశారు. సీపీ కార్యాలయం వద్ద రోప్ పార్టీ, ప్రధాన గేటు ముందు ముళ్లకంచెను ఏర్పాటు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్.. సీపీ కార్యాలయం దాటిన అనంతరం ఓ మహిళా నేత తోపాటు కొంతమంది కార్యకర్తలు సీపీ కార్యాలయంలోపలికి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు నివారించారు. బందోబస్తు ఏర్పాట్లను నలుగురు డీసీపీలు పర్యవేక్షించారు.

నిజాయితీ ఉంటే కేసీఆర్ రాజీనామా చేయాలి
బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

మోదీ దిష్టిబొమ్మ, బీజేపీ ఫ్లెక్సీ దహనం
బీఆర్ఎస్‌వీ నాయకుల అరెస్టు, కేయూ వద్ద ఉద్రిక్తత

- వివరాలు 8లో ▸

గొర్రెల పంపిణీ వేగవంతం కావాలి

- 'రెండో విడత' గ్రౌండింగ్‌కు ప్రత్యేక బృందాలు
- వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్: వరంగల్ జిల్లాలో రెండో విడత గొర్రెల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెండో విడత గొర్రెల పంపిణీ పథకం అమలుకు విధి విధానాలపై అధికారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో మొదటి విడతలో 10,189 మందికి గొర్రెల యూనిట్లు అందజేశామని, రెండో విడతలో 12,764 దరఖాస్తులు వచ్చాయన్నారు. లబ్ధిదారుల ఎంపిక కోసం 13 మండలాలకు ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో వరంగల్ అదనపు కలెక్టర్ శ్రీవత్స, జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి బాలకృష్ణ పాల్గొన్నారు.

నెలాఖరులోగా బియ్యం సరఫరా చేయాలి

జిల్లాలోని రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు రబీ 2021-22 సంవత్సరానికి సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్(సీఎంఆర్)ను ఏప్రిల్ 31లోగా సరఫరా చేయాలని వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో రైస్ మిల్లర్స్, ఎఫ్‌సీఐ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీవత్స కోట, డీఎస్ఓ గౌరీశంకర్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ సభ్యుడు అంజయ్య, యుగేందర్, ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

వర్ధంతి సభను విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంసీపీఐ నాయకులు

హన్మకొండ: ప్రజా ఉద్యమాల నాయకుడు మహ్మద్ గౌస్ స్తూపం ఆవిష్కరణ, ద్వితీయ వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఎంసీపీఐ(యు) హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసరెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 19న ఉదయం 11 గంటలకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొత్తూరులో స్తూపం ఆవిష్కరణ, వర్ధంతి సభ జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం హనుమకొండలోని తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను హంసరెడ్డి, ఆపార్టీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సావిత్రి, గడ్డం నాగార్జున, నాయకులు చంద్రయాకమ్మ, రామ్మోహన్, అశ్విని, కళ్యాణి, పార్వతి, భాను లక్ష్మి పాల్గొన్నారు.

న్యూస్‌రీల్

నేడు టీచర్లు, లెక్చరర్లతో ఎమ్మెల్సీ ముఖాముఖి

విద్యారణ్యపురి: ఉపాధ్యాయులు, అధ్యాపకులతో హనుమకొండలోని యూనివర్సిటీ లా కళాశాలలో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12-30గంటలవరకు ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎం.సదాశివరెడ్డి, జనరల్ సెక్రటరీ పెండెం రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విద్యారంగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలపై చర్చించవచ్చని పేర్కొన్నారు.

హెచ్‌పీఎస్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కాజీపేట అర్బన్: హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట్, రామాంతపూర్‌లో 1వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి ఉప సంచాలకులు నిర్మల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ జిల్లాలోని ఎస్సీ బాలబాలికలు 2023-24 విద్యా సంవత్సరానికి గాను హెచ్‌పీఎస్‌లో 1వ తరగతిలోకి 2 సీట్లకు ఈనెల 17వ తేదీన సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు తీసుకోవాలని సూచించారు. ఆ దరఖాస్తులను మే 1వ తేదీలోపు అంబేడ్కర్ భవన్‌లోని సహాయ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయం, హసన్‌పర్తిలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో అందజేయాలని కోరారు.

కోటను సందర్శించిన పంజాబ్ ఐపీఎస్ అధికారులు

ఖిలా వరంగల్: ఖిలా వరంగల్ కోటను శనివారం సాయంత్రం పంజాబ్, మణిపూర్ రాష్ట్రాల ఐపీఎస్ అధికారులు అనుపం, సుడర్ విడి సందర్శించారు. మధ్యకోటలోని కాకతీయుల శిల్పాల కళా సంపదను ఆసక్తిగా తిలకించారు. ఆనంతరం శ్రీశంభులింగేశ్వరస్వామి, చతుర్ముఖ లింగాన్ని దర్శించుకుని పూజలు చేశారు. కాకతీయుల నిర్మాణ శైలి, విశిష్టతను కోట గైడ్ రవియాదవ్ వారికి వివరించారు. వారివెంట మిల్స్‌కాలనీ ఎస్సై శ్రీలత, కేంద్ర పురావస్తు శాఖ కోఆర్డినేటర్ శ్రీకాంత్, టీఎస్‌టీడీసీ ఇన్‌చార్జ్ అజయ్ ఉన్నారు.

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసిన విప్ వినయ్‌భాస్కర్



హన్మకొండ అర్బన్ : ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ శనివారం హైదరాబాద్‌లో పర్యాటక, సాంస్కృతిక పురావస్తుశాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను కలిశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని చారిత్రాత్మక, పర్యాటక ప్రదేశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, జిల్లాలో పర్యాటక, సాంస్కృతిక, క్రీడారంగాల పరంగా చేపట్టాల్సిన పనులు, వాటి పురోగతిపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 18న హనుమకొండకు రానున్నట్లు తెలిపారు. రాష్ట్ర, జిల్లా అధికారులతో చేపట్టాల్సిన పనులు, జరుగుతున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తానని తెలిపారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ వాసుదేవ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన పోలీస్ కస్టడీ

కమలాపూర్: పదో తరగతి హిందీ ప్రశ్నపత్రం లీకేజీ, కాపీ కుట్ర కేసులో నిందితుడైన కమలాపూర్ మండలం దేశరాజుపల్లికి చెందిన పోతనబోయిన వర్షిత్ అలియాస్ చందు పోలీస్ కస్టడీ ముగిసింది. కోర్టు అనుమతితో వర్షిత్‌ను శుక్రవారం రెండు రోజుల కస్టడీకి తీసుకున్న కమలాపూర్ పోలీసులు స్థానిక పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి.సంజీవ్ ఆధ్వర్యంలో పలు కోణాల్లో విచారించారు. రెండు రోజుల విచారణ అనంతరం అతన్ని శనివారం హనుమకొండలోని ఫోర్త్ అడిషనల్ జేఎఫ్‌సీఎం కోర్టు మేజిస్ట్రేట్ ఎం.సరిత ఎదుట హాజరుపర్చారు. మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ సంజీవ్ తెలిపారు.

ఎండ తీవ్రతకు జాగ్రత్తలు పాటించాలి

డీఎంహెచ్‌ఓ సాంబశివరావు



ఎంజీఎం : వేసవిలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్న క్రమంలో వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, జాగ్రత్తగా ఉండాలని హనుమకొండ డీఎంహెచ్‌ఓ సాంబశివరావు ప్రజలకు సూచించారు. వడదెబ్బకు గురైనప్పుడు శరీర ఉష్ణోగ్రత పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటిశాతం కోల్పోవడం, మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంటరావడం, పాక్షికంగా, పూర్తిగా అపస్మారక స్థితిలోకి వెళ్లే లక్షణాలు కనిపిస్తాయని వివరించారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలని, శరీరాన్ని చల్లని నీటితో ముంచిన గుడ్డతో తుడవాలని సూచించారు. ఉప్పు కలిగిన మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని తాగించాలని తెలిపారు. సత్వర చర్యల కోసం 108 అత్యవసర సేవలను సంప్రదించాలని కోరారు. ఎండలోకి వెళ్లాల్సి వస్తే తలపై గొడుగు, టోపి, తెల్లని రుమాలు తప్పక ధరించాలని సూచించారు. ప్రతి ఆరోగ్యకేంద్రం, ఉప కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

పారా లీగల్ వలంటీర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ లీగల్: పారా లీగల్ వలంటీర్ల నియామకానికి ఈనెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలని వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి, కార్యదర్శి ఉపేందర్‌రావు కోరారు. ప్రజలకు న్యాయపరమైన సలహాలను అందించడంతోపాటు వారి న్యాయం చేయాలనే ఆలోచన గల ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు తమ బయోడేటా, గుర్తింపు కార్డు, 3 పాస్‌ఫోర్ట్ సైజు ఫొటోలు, సంబంధిత పత్రాలను జిల్లా కోర్టు అవరణలోని న్యాయ సేవా సదన్ బిల్డింగ్‌లో అందజేయాలని తెలిపారు. వలంటీర్ల కనీసం విద్యార్హత పదో తరగతి అని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ తరగతులు నిర్వహించిన అనంతరం పారా లీగల్ వలంటీర్లుగా నియమిస్తారని, ఎలాంటి జీతంగా గానీ, దినసరి వేతనం గానీ ఉండదని వివరించారు. మరింత సమాచారం కోసం నేరుగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థను, లేదా 9391807362 ఫోన్‌నంబర్‌లో సంప్రదించాలని వారు కోరారు.

నేడు మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు పరీక్ష

విద్యారణ్యపురి: మోడల్ స్కూళ్లలో ప్రవేశాలకు ఆదివారం పరీక్షలు నిర్వహించనున్నారు. ఈమేరకు హనుమకొండ జిల్లాలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. కమలాపూర్, భీమదేవరపెల్లి, ఎల్కతుర్తి మోడల్ స్కూళ్లు పరీక్ష కేంద్రాలుగా ఉన్నట్లు డీఈఓ ఎండీ అబ్దుల్‌హై, ఏసీజీ చలపతిరావు శనివారం తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశాలకు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. 532 మంది అభ్యర్థులు ఈ పరీక్షను రాయనున్నారు. మోడల్ స్కూళ్లలో 7, 8, 9, 10 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు కూడా అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. 380 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు వారు పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలో మూడు పరీక్ష కేంద్రాలకు ముగ్గురు చీఫ్ సూపరింటెండెంట్లు, ముగ్గురు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను నియమించారు. అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు డీఈఓ తెలిపారు.

కబ్జాదారుడి అరెస్ట్

- వృద్ధ దంపతులను మాయ చేసి ఎకరన్నర రిజిస్ట్రేషన్
- టాస్క్‌ఫోర్స్ విచారణలో బయటపడిన బాగోతం
- రూ.13లక్షల నగదు రికవరీ
- వివరాలు వెల్లడించిన టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి
- నిందితుడు రెండు సార్లు కార్పొరేటర్‌గా పోటీ

ఖిలా వరంగల్: వృద్ధ దంపతులను మోసం చేసి నకిలీ పత్రాలు సృష్టించి భూ ఆక్రమణకు పాల్పడిన వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఏసీపీ జితేందర్‌రెడ్డి శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ రంగశాయిపేట ప్రాంతానికి చెందిన శేర్ల చంద్రమౌళి(84), మనమ్మ (75) దంపతులకు వారసత్వంగా రంగశాయిపేట శివారు సర్వే నంబర్ 272/ఏలో ఎకరన్నర వ్యవసాయ భూమి ఉంది. చంద్రమౌళికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. రంగశాయిపేటలోని సర్వేనంబర్ 178లో మరో 622గజాల భూమిలో 191 గజాల భూమిని తన కుమార్తె పేరు మీద రిజిస్ట్రేషన్ చేద్దామని తమకు పరిచయస్తుడైన ఉర్సు కరీమాబాద్ గాంధీనగర్ వీధికి చెందిన గడ్డం యుగంధర్(36) సంప్రదించారు. ఇదే అదునుగా భావించిన యుగంధర్ రిజిస్ట్రేషన్ చేయిస్తానని చెప్పి వారికి చెందిన ఎకరన్నర భూమిని కూడా వారికి తెలియకుండా తన పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించుకుంటాడు. తరువాత ఆ వృద్ధ దంపతులు మోసపోయామని గ్రహించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వీ.రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. సీపీ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి లోతైన విచారణ చేపట్టారు.

విచారణలో బయటపడిన కబ్జాల బాగోతం

టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి చేపట్టిన విచారణలో ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. గడ్డం యుగంధర్ 40వ డివిజన్ కార్పొరేటర్‌గా రెండు సార్లు ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఓడిపోయాడు. స్థానికంగా పరిచయాలే అతనికి పెట్టుబడిగా మారింది. ఈ క్రమంలో 2010లో శేర్ల చంద్రమౌళి దగ్గర సర్వే నంబర్ 253/సీ,273/ఏలోని 17 గంటల భూమిని యుగంధర్ కొనుగోలు చేశాడు. ఈ పరిచయాన్ని అడ్డుపెట్టుకుని వారి కుటుంబానికి దగ్గరయ్యాడు. తరువాత శేర్ల చంద్రమౌళికి, అతని కొడుకులకు కుటుంబ తగాదాలు రావడంతో దీనిని అదునుగా తీసుకున్న యుగంధర్.. 2015లో చంద్రమౌళి కుమార్తెకు 191 గజాల భూమిని రిజిస్ట్రేషన్ చేసే క్రమంలో పత్రాలపై సంతకాలు పెట్టేటప్పుడు సహాయం చేస్తున్నట్లుగా నటించాడు. అదే సమయంలో చంద్రమౌళి కుమారుల సంతకాలు ఫోర్జరీ చేసి సిద్ధంగా ఉంచిన పత్రాలను వాటి మధ్యలో పెట్టి తన పేరు మీద సర్వేనంబర్ 272/ఏలోని ఎకరన్నర భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు.



నిందితుడు
గడ్డం యుగంధర్

- తరువాత 4నెలల వ్యవధిలో శేర్ల చంద్రమౌళి, భార్య మనెమ్మలను రైతుబంధు ఇప్పిస్తానని రిజిస్ట్రేషన్ ఆఫీసుకి తీసుకెళ్లాడు. వాళ్లకి చెందిన సర్వే నంబర్ 234/ఏలోని మరో 3 ఎకరాల 25 గుంటల భూమిని తనకు వరుసకు అన్న అయిన గడ్డం అశోక్ వద్దనుంచి ఆ వృద్ధ దంపతులు రూ.10లక్షల అప్పు తీసుకున్నట్లు, దానికింద భూమిని కుదువపెట్టినట్లు రాయించి సంతకాలు పెట్టించాడు.
- రెండేళ్ల తర్వాత తాము మోసపోయామని గ్రహించిన వృద్ధ దంపతులు.. యుగంధర్ దగ్గరికి వెళ్లి అడగగా భయభ్రాంతులకు గురి చేసి కోర్టునుంచి రూ.10లక్షల అప్పు ఉన్నట్లుగా నోటీసులు పంపించాడు. అప్పు కట్టకపోతే 3 ఎకరాల 25గుంటల భూమిని కూడా తీసుకుంటా భయపెట్టాడు. దిక్కుతోచని స్థితిలో ఆ వృద్ధ దంపతులు.. ఆ భూమిని అమ్మగా వచ్చిన రూ.13లక్షలు డబ్బులని అసలు, వడ్డీకింద యుగంధర్‌కి ఇచ్చారు.

ఫిర్యాదుతోనే న్యాయం

బాధితుల ఫిర్యాదు, సీపీ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో టాస్క్‌ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు. విచారణలో ఇంతకుముందు గడ్డం యుగంధర్‌పై వివిధ పోలీస్ స్టేషన్లలో 8 కేసులు నమోదైనట్లు తేలింది. విచారణలో తాను నకిలీ భూ పత్రాలు సృష్టించి ఎకరన్నర భూమిని కబ్జా చేశానని, 3 ఎకరాల 25గంటల భూమిని కూడా రూ.10లక్షలకి తనఖా పెట్టుకున్నానని ఒప్పుకున్నాడు. ఇతని దగ్గరనుంచి తనఖా పెట్టుకున్న డబ్బులను స్వాధీనం పర్చుకుని తదుపరి విచారణ నిమిత్తం మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించినట్లు ఏసీపీ తెలిపారు.

కేసు ఛేదించిన టాస్క్‌ఫోర్స్ అధికారులకు అభినందనలు

వృద్ధ దంపతుల కేసును ఛేదించి నిందితుడు యుగంధర్ నుంచి రూ.13లక్షలు రికవరీ చేయడంలో చొరవ చూపిన టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఎం.జితేందర్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ కొమ్మూరి శ్రీనివాస్‌రావు, ఎస్సైలు నిసార్‌పాషా, లవన్‌కుమార్, శరత్‌కుమార్, కానిస్టేబుళ్లు శ్రవణ్‌కుమార్, నాగరాజు, రాజు, శ్రీనివాస్, భిక్షపతి, రాజేష్,నవీన్ శ్రీధర్, నరేష్,కిరణ్ అబ్దుల్లాలను పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ అభినందించారు.

నేటితో ప్రవేశ దరఖాస్తు గడువు ముగింపు

విద్యారణ్యపురి: మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకులాల సొసైటీలో జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఈవిద్యా సంవత్సరం 2023-24లో ప్రవేశాలకుగాను ఆర్జేసీ సెట్, ఆర్డీసీ సెట్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంజేపీటీబీసీ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఎం.శిరీష ఒక ప్రకటనలో కోరారు. అర్హత కలిగిన విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. ఈప్రవేశ పరీక్ష కోసం దరఖాస్తులు చేసుకునేందుకు ఈనెల 16 వరకు చివరి గడువు ఉందని పేర్కొన్నారు. వివరాలకు సంబంధిత వెబ్‌సైట్ ఎంపీటీబీసీ.డబ్ల్యూఆర్‌ఈఐఎస్.సీజీజీ.గౌట్.ఇన్‌లో చూడాలని పేర్కొన్నారు.

కురవి ఠాణాలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- తమ్ముడి ప్రేమపెళ్లి వ్యవహారమే కారణం..?
- ఆస్పత్రికి తరలింపు..


పోలీస్‌స్టేషన్ ఆవరణలో పడిపోయిన నరేష్

కురవి: మహబూబాబాద్ జిల్లా కురవి పోలీస్‌స్టేషన్ ఆవరణలో శనివారం సాయంత్రం కురవి మండలం అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన కొత్త నరేష్ అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన కొత్త నరేష్ తమ్ముడు వేణు.. కురవి మండలానికి చెందిన ఓ అమ్మాయి కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ క్రమంలో ఆ అమ్మాయి తల్లిదండ్రులు ఆమెను వేరే వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. ఆమె వారం రోజుల క్రితం తల్లిగారింటికి వచ్చింది. ఈ నెల 9వ తేదీ తెల్లవారుజామున సదరు అమ్మాయి.. ప్రేమికుడు అయిన వేణుతో వెళ్లి ఆంజనేయ స్వామి ఆలయం వద్ద దండలు మార్చుకున్నారు. ఈ ఘటనపై అమ్మాయి తల్లిదండ్రులు కురవి పోలీసులకు ఫిర్యాదు చేయగా అదే రోజు మహిళ మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. వేణుతోపాటు అమ్మాయి వేరే ప్రాంతంలో ఉండగా శనివారం పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చారు. అమ్మాయిని సఖీ కేంద్రంలో ఉంచినట్లు పోలీసులు తెలిపారు. ఈ సమయంలో వేణును పోలీస్‌స్టేషన్‌లోనే ఉంచారు. అమ్మాయి తరఫు బంధువులు వేణును చంపుతామని బెదిరించడంతో అతని అన్న నరేష్ స్టేషన్ ఆవరణలోనే వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి పడిపోయాడు. అక్కడ ఉన్న పోలీసులు, బంధువులు అతన్ని ఆటోలో మహబూబాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. ఈ విషయమై కురవి ఎస్సై బి.రామును వివరణ కోరేందుకు ఫోన్ చేయగా స్పందించలేదు.

మాజీ సర్పంచ్‌పై దాడి

పరకాల: మండలంలోని లక్ష్మీపురం సర్పంచ్ ఆముదాలపల్లి మల్లేషం గౌడ్, అతని సోదరుడు క్రాంతికుమార్ దాడి చేసిన ఘటనలో అదే గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ ఆముదాలపల్లి అశోక్‌కు గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. బాధితుడు అశోక్ అదే గ్రామానికి చెందిన ఒకరింటికి ఫంక్షన్‌కు వెళ్లి వస్తున్న క్రమంలో మద్యంమత్తులో ప్రస్తుత సర్పంచ్ మల్లేష్, అతని సోదరుడు క్రాంతికుమార్ బండరాయితో దాడి చేసి గాయపర్చారు. గాయపడ్డ అశోక్ పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కేసీఆర్ రాజీనామా చేయాలి

- సీఎం గద్దె దిగే వరకు పోరాటం
- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్


మాట్లాడుతున్న బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

హన్మకొండ: ప్రశ్నపత్రాల లీకేజీకి టీఎస్ పీఎస్సీదే బాధ్యత కాదని, సంపూర్ణ బాధ్యత ప్రభుత్వానిదేనని, దమ్ము, ధైర్యం నిజాయితీ ఉంటే కేసీఆర్ సీఎం పదవికి రాజీనామా చేయాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. నిరుద్యోగ మార్చ్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రశ్నపత్రాల లీకేజీకి కేసీఆర్ సిగ్గుతో తలదించుకోవాలి, ఆరు నెలలైతే ఈ ప్రభుత్వం బంగాళాఖాతంలో కలిసి పోతుందన్నారు. మీరు రాసిచ్చే స్క్రిప్ట్ చదివే పోలీసులు, సిట్‌ల మీద నమ్మకం లేదని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. టీఎస్ పీఎస్సీలో వినియోగిస్తున్న సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఎవరివో బండారం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ గద్దె దిగే వరకు ఈ ఉద్యమం కొనసాగుతోందని అన్నారు. ఈ దోపిడీ ప్రభుత్వాన్ని, పోలీసురాజ్యాన్ని గద్దె దింపే వరకు కేసీఆర్ ప్రభుత్వాన్ని పాతరేసే వరకు విద్యార్థి, యువత కదం తొక్కాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ మీ తాటాకు చప్పుళ్లకు బీజేపీ భయపడదన్నారు.

యువత ఆశయాలను నెరవేర్చేందుకే నిరుద్యోగ మార్చ్ : లక్ష్మణ్

యువత ఆశయాలు, లక్ష్యాలను నెరవేర్చేందుకు నిరుద్యోగ మార్చ్ చేపట్టామని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్ అన్నారు. ఎవరూ నిరాశ చెందవద్దని, వచ్చేది బీజేపీ ప్రభుత్వమని జాబ్ క్యాలెండర్ ప్రకటించి, 3 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎనిమిదేళ్ల తర్వాత టీఎస్ పీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చి మోసం చేసిందని ధ్వజమెత్తారు. లీకేజీ కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.




మాట్లాడుతున్న కె. లక్ష్మణ్, రఘునందన్‌రావు, ప్రభాకర్

దళితులను వంచించిన కేసీఆర్ : ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దళితులను సీఎం చేస్తానని, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, మూడెకరాల భూమి ఇస్తానని, ఇంకా పలు హామీలు ఇచ్చి సీఎం కేసీఆర్ వంచించారని ఎమ్మెల్యే రఘునందన్ రావు విమర్శించారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశానని తాను చేసిన పాపాలు అన్ని పోయాయని అనుకుంటున్నారని, చేసిన తప్పులు కనిపిస్తూనే ఉంటాయన్నారు. ఒక రోజైనా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చారా అని ప్రశ్నించారు.

బీఆర్‌ఎస్ మంత్రులకు వీఆర్‌ఎస్ తప్పదు : నిరుద్యోగ మార్చ్ కన్వీనర్ ప్రభాకర్

తెలంగాణ ప్రజలను వంచిస్తున్న, నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్న బీఆర్‌ఎస్ మంత్రులకు వీఆర్‌ఎస్ తప్పదని నిరుద్యోగ మార్చ్ కన్వీనర్ ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడి సాధించుకున్న రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఏ ఒక్క దానికి న్యాయం చేయలేదని విమర్శించారు. లీకేజీల బోర్డును కొనసాగిస్తూనే తిరిగి పరీక్షలు నిర్వహిస్తామనడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుత బోర్డును రద్దు చేసి, నూతన బోర్డు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

మోదీ దిష్టిబొమ్మ దహనం


మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్‌ఎస్‌వీ నాయకులు

కేయూ క్యాంపస్: కేంద్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్రసమితి విద్యార్థి విభాగం (బీఆర్‌ఎస్‌వీ) ఆధ్వర్యంలో శనివారం కాకతీయ యూనివర్సిటీ మొదటిగేట్ వద్ద ప్రధానీ నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బీజేపీ బండి సంజయ్‌ది నిరుద్యోగ మార్చ్‌కాదు రాజకీయమార్చ్ అంటూ నిరసన తెలిపారు. దిష్టిబొమ్మ దహనం చేశాక గేట్‌వద్ద ఉన్న బీజేపీ నిరుద్యోగుల మార్చ్ ఫ్లెక్సీని దహనం చేస్తుండగా అక్కడే ఉన్న పోలీసులు అడ్డుకున్నారు.అప్పటికే కొంత ఫ్లెక్సీ కాలిపోయింది ఈ సందర్భంగా పోలీసులకు, బీఆర్‌ఎస్‌వీ నాయకులకు మధ్య తోపులాట జరిగింది. దీంతో కొంత సేపు ఉద్రిక్తత నెలకొని ఉంది. పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. బీఆర్‌ఎస్‌వీ నాయకులను అరెస్టు చేసి బలవంతంగా లాక్కెళ్లి వాహనంలో ఎక్కించి తొలుత కేయూ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.అనంతరం అక్కడి నుంచి ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, ఇన్‌చార్జ్ జెట్టి రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ ప్రక్రియ చేస్తున్న తరుణంలో బండి సంజయ్ నిరుద్యోగుల మార్చ్ అంటూ రాజకీయ మార్చ్ చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 80 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తుంటే నిరుద్యోగ మార్చ్ చేయటం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని 10 లక్షల ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, రాష్ట్ర కార్యదర్శి సూర్యకిరణ్, ఉపాధ్యక్షుడు బి.మనోజ్, జిల్లా కోఆర్డినేటర్ లంక రాజగోపాల్, బాధ్యులు, డాక్టర్ పాలకుల కొమురయ్య, పి.నాగరాజు, కలకోట్ల సుమన్, గొల్లపెల్లి వీరు, మధు, వినోద్, రాంబాబు, కళ్యాణ్,టోని పాల్గొన్నారు. 11 మంది బీఆర్‌ఎస్‌వీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు.

కేయూ వద్ద భారీ బందోబస్తు

టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీలపై బీజేపీ నిరుద్యోగ మార్చ్‌ను శనివారం సాయంత్రం కేయూ నుంచి నిర్వహించనుండటంతో ఉదయం నుంచే యూనివర్సిటీ వద్ద పోలీసుల బందోబస్తు నిర్వహించారు. కేయూ క్రాస్ రోడ్డునుంచి కూడలి వద్ద ఆ రోడ్డులో మొత్తం బీజేపీ, నిరుద్యోగ మార్చ్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. నిరుద్యోగ మార్చ్‌కు కేయూ విద్యార్థి జాక్ సంఘీభావంగా నిరుద్యోగ విద్యార్థులు పాల్గొంటామని తెలియజేసింది.ఉమ్మడి జిల్లా నుంచి నిరుద్యోగులు ఇక్కడికి చేరుకుంటారనడంతో యూనివర్సిటీ ప్రాంతంలో భారీస్థాయిలో పోలీసులు మోహరించారు.

పటిష్టతకు మారుపేరు.. భారతి సిమెంట్

- మార్కెట్‌లో అల్ట్రాఫాస్ట్ పేరుతో ఫాస్ట్‌సెట్టింగ్ సిమెంట్
- తాపీమేస్త్రీల సమావేశంలో సంస్థ మార్కెటింగ్ మేనేజర్ సతీష్‌రాజు


సమావేశంలో తాపీమేస్త్రీలకు బహుమతులు అందజేస్తున్న సతీష్‌రాజు

తొర్రూరు : సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదుగుతున్న భారతి సిమెంట్ అల్ట్రాఫాస్ట్ పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్‌ను తెలంగాణలో విడుదల చేసిందని, పటిష్టతకు మారుపేరు భారతి సిమెంట్ అని సంస్థ మార్కెటింగ్ మేనేజర్ సతీష్ రాజు అన్నారు. శనివారం డివిజన్‌కేంద్రంలోని సాయిరామ్ సిమెంట్స్‌లో తాపీమేస్త్రీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టెక్నికల్ మేనేజర్ సునీల్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్‌లతో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందని తెలిపారు. ముఖ్యంగా స్లాబులు, ఫిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారులకు సరైన ఎంపిక అని తెలిపారు. అల్ట్రాఫాస్ట్ వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందిస్తామని, స్లాబ్ కాంక్రీట్ సమయంలో నిపుణులైన భారతి సిమెంట్ ఇంజనీర్లు సైట్ వద్దకే వచ్చి సహాయపడతారని పేర్కొన్నారు. మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్‌లతో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్ సిమెంట్ బలం అధికంగా ఉంటుందని తెలిపారు. అనంతరం తాపీ మేస్త్రీలకు రూ.లక్ష ప్రమాదబీమా బాండ్లను 100 మందికి అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ ఆఫీసర్ శివప్రసాద్, టెక్నికల్ ఇంజనీర్ సాగర్‌రెడ్డి, డీలర్స్ అశోక్‌రెడ్డి, తాపీమేస్త్రీలు పాల్గొన్నారు.

హక్కుల పరిరక్షణకు పోరాడాలి

- ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

నెహ్రూసెంటర్ : కార్మికుల హక్కులు, చట్టాల పరిరక్షణ కోసం కార్మికులు పోరాడాలని ఐఎఫ్‌టీయూ జాతీయ అధ్యక్షుడు సాధినేని వె వెంకటేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ సమావేశం ఆరెల్లి కృష్ణ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికవర్గ మనుగడకు ముప్పు తెస్తున్న దోపిడీ పాలకులకు వ్యతిరేకంగా పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్మికవర్గాన్ని కులం, మతం పేరుతో చీల్చేందుకు, ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించడానికి మోదీ ఆధ్వర్యంలో ఆర్‌ఎస్‌ఎస్ శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. దేశంలో ఆర్‌ఎస్‌ఎస్, హిందుత్వ ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా కార్మికవర్గం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 23న కేసముద్రం మండలంలో ఐఎఫ్‌టీయ రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు వెంకటేశ్వర్‌రావు తెలిపారు. సమావేశంలో జే.సీతారామయ్య, గడ్డం అనురాధ, కట్ట విశ్వనాథ్, ఎం.శ్రీనివాస్, శివ్వారపు శ్రీధర్, శివబాబు, ఎస్‌కె మదార్, ఎల్.విశ్వనాథం, రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు వచ్చి.. అనంతలోకాలకు

- రెండ్రోజుల క్రితం ఎస్సారెస్పీ కాలువలో పడి యువకుడి గల్లంతు
- మృతదేహం లభ్యం


పెండ్లి వేడుకలో భార్య ఉమతో చరణ్ (ఫైల్)

పెద్దవంగర: ఆ దేవుడు నిన్ను తీసుకెళ్లాడా బావా.. నాకు తోడుగా ఉంటావనుకుంటే.. ఇలా మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయావా.. అంటూ చరణ్ భార్య ఉమ రోదించిన తీరు అక్కడి వారిని కంటతడి పెట్టించింది. పెళ్లై 5 నెలలు కాక ముందే భర్త మృతి చెందడంతో ఆ యువతి గుండెలవిసేలా విలపించింది. బంధువు అంత్యక్రియలకు వచ్చిన యువకుడు ఎస్సారెస్పీ కాలువలో పడి శుక్రవారం గల్లంతైన విషయం తెలిసిందే. గల్లంతైన ఆ యువకుడు శనివారం శవమై తేలాడు. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి స్వస్థలం కాగా ప్రస్తుతం హన్మకొండలో నివాసం ఉంటున్నారు. గుగులోత్ రాములు-కళమ్మ దంపతులకు ముగ్గురు సంతానం. పెద్దవాడు గుగులోత్ చరణ్ (29) ఐదు నెలల క్రితమే పాలకుర్తి మండలం అయ్యంగారిపల్లె ఎల్లమ్మగడ్డకు చెందిన ఉమతో వివాహమైంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పెద్దవంగర మండలంలోని గంట్లకుంట శివారు అమర్‌సింగ్ తండాలో తమ బంధువు జాటోతు అమర్‌సింగ్ మృతి చెందాడు. శుక్రవారం తన తల్లిదండ్రులతో కలిసి అంత్యక్రియలకు వచ్చాడు. అనంతరం కాలకృత్యాలు తీసుకునేందుకు పక్కనే ఉన్న ఎస్సారెస్పీ కాలువలోకి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడిపోయాడు. గమనించిన స్థానికులు అతన్ని రక్షించేందుకు తాడు సహాయంతో ప్రయత్నించినా ఈత రాకపోవడంతో నీటిప్రవాహం ఎక్కువగా ఉండడంతో చరణ్ గల్లంతయ్యాడు. శనివారం తెలవారుజామున మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతుడికి తల్లిదండ్రులు, ఇద్దరు చెల్లెలు ఉన్నారు. మృతుడి తండ్రి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై రాజు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

FLAT FOR SALE

■ వరంగల్, హనుమకొండ, భీమారం సీతారామ ఆంజనేయ స్వామి గుడి దగ్గరలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మి నివాస్ నందు 2BHK FLATS అమ్మకానికి కలవు. Good Ventilation, Ready to Occupy సంప్ర॥ 9849101554. [WA-2951]

■ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్డుకి, SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంటులో 2 & 3 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-26912]

■ LAUNCHING OFFER: రూ. 3 లక్షలకే 18 లక్షల విలువ గల 1050 Sft. గల 2 BHK Flat సొంతం చేసుకోండి, ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి Temple నుండి 2 కి.మీ. మాత్రమే ఫోన్: 9948525151, 6262838353 మార్కెటింగ్‌కు ఏజెంట్లు కావలెను. [HA-29333]

■ Flat For Sale Very Good 2 Bedroom Apartment 1200sft TNGO Colony in Warangal Resonable Price. Very Good Location Ph: 7013961066 [HA-05]

HOUSE FOR SALE

■ ఉర్సుగుట్ట నుండి ఖాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్డు ప్రక్కన, భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా 2 & 3 BHK Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-26914]

■ వరంగల్, రంగశాయిపేట, శేషాద్రిహిల్స్‌లో E/F తో గల డీలక్స్ Ready to Occupy 2 BHK House అమ్మకానికి కలదు. సెల్: 7660008666, 8309035091. [WA-26916]

■ ములుగురోడ్డు కాకతీయ కెనాల్ కన్నెమూల గణపతి టెంపుల్‌కి దగ్గరలో G+1 తో గల Independent Houses అమ్మకానికి కలవు. సెల్: 7660008666, 8309035091. [WA-26918]

PLOT FOR SALE

■ హన్మకొండ, గోపాల్‌పూర్ కల్లు మండువ దగ్గరలో విద్యాధరి స్కూల్ ప్రక్కన EAST ఫేసింగ్ 110 ఫీట్ల మెయిన్ రోడ్డుకు సెకండ్ బిట్ గల 1000 చ॥గ॥ల ప్లాట్ అమ్మబడును. సంప్ర॥ 9849101554. [WA-2953]

■ దుర్గాదేవి కాలనీ రోడ్ నెంబర్. 3, హంటర్ రోడ్‌లో 271 చ॥గ॥ల నార్త్ ఫేసింగ్ 40x61 తో కూడిన ఫుల్ LRS గల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 8341368328, 9059973792. [WA-2952]

■ వరంగల్ చింతల్‌లో ఉత్తరం ఫేస్‌గల 285 గజాల ఓపెన్ ప్లాట్ అమ్మబడును. వివరాలకు వెంటనే సంప్రదించండి. సెల్: 6300185339 [W-785486]

■ మామునూర్ సెంటర్లో 347 చదరపు గజాల నార్త్ ఈస్ట్ కార్నర్ ప్లాటుకై సంప్రదించవల్సిన సెల్ నెం: 9032111600. [W-785515]

■ GWMC - KUDA పరిధిలోని 3300 చ॥గ॥ ఏనుమాముల మార్కెట్ మేన్‌గేట్‌కి ఎదురుగా 2 సైడ్ రోడ్స్ ఫేసింగ్ భూమి అమ్మకానికి కలదు. సంప్ర॥ 9440290009, 9441689294. [W-785516]

100 PLOTS 100 GIFTS

■ Breeza కారు, 10 హీరో బైక్స్, 10 LED TV లు, 10 AC లు, 20 కూలర్లు, 20 మిక్సీలు etc. ప్లాటుకు కేవలం 2 లక్షలు మాత్రమే. సెల్: 9700518878, 9154047151 [WA-6944]

FLAT FOR SALE

■ HNK, Subedari 2 BHK (1250 Sft) & 3 BHK (1650 Sft) Flats for Sale. JP Constructions, Vijayapal Colony, Road No.3, Waddepally, Hanamkonda, WGL. Cell: 9989429744. [WA-0220]

SERVICES

■ అతితక్కువ డాక్యుమెంట్స్‌తో రుణాలు ఇవ్వబడును. వ్యక్తిగత, ప్రాపర్టీ, వ్యాపారం, వ్యవసాయం, మార్క్‌షీట్ రుణాలు ఇవ్వబడును. సంప్ర: 7731886547. [T-20]

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

■ మీ యొక్క సెప్టిక్ ట్యాంక్స్ నిండినవా? నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా మీ సెప్టిక్ ట్యాంక్స్ క్లీన్ చేయబడును. సంప్ర॥ డి.యస్. రావు, సెల్: 9849145043. [W-785478]

జ్యోతిష్యాలయం

■ కేరళ మాంత్రిక సాయి స్వరూప జోతిష్య వ: ఏ. అయ్యప్పన్ (స్త్రీపు) వశీకరణం, సంతాన, ఉద్యోగ, ప్రేమ వివాహం, సతి-పతి కలహం, ప్రేమలో మోసపోవడం ఏలాంటి గుప్త కష్టకర నిఘాడ సమస్యలకు శాశ్వత పరిష్కారం. సంప్ర॥ 9573677754 [Y-784258]

WANTED

■ Computer Operator / Ware house incharge preferred Qualification: Education Background (Bachelor's Degree Preferred) Efficient in Tally Prime & MS Office, Fluent in English, Telugu & Hindi, please send your resume to info@primetex-tiles.in., Last date to Apply 18-04-2023, Interview follows for impressive profiles. [WA-897]

■ Wanted Experienced: (1) Project Manager, Qua: MSW / MA Sociology, Degree 10 year Ex. (2) M&E Qua: B.Com, Send CV to navyasriwgl@gmail.com [WA-6948]

■ వరంగల్ అండర్ బ్రిడ్జ్ దగ్గర గల గణేష్ ఆయిల్స్‌లో పనిచేయుటకు అనుభవం మరియు లైసెన్స్ కల్గిన ఆటో డ్రైవర్ కావలెను. సంప్ర॥ 9440171643. [WA-6949]

■ హన్మకొండ, నయీంనగర్‌లో ఓవర్సీస్ కన్సల్టెన్సీ ఆఫీస్‌కు English Fluency ఉండి కంప్యూటర్ వచ్చిన లేడీ ఆఫీస్ అసిస్టెంట్ కావలెను. సంప్ర॥ 9393350567. [WA-6950]

■ Kamalatmika Poultry is Looking for the following positions 1) Chicken Cutters 2) Dressing People 3) Sales Executives. Exp. is mandatory in the same domain. Attractive Salary & Bonus. Cell: 8106112401. [W-785482]

■ Urgently Required RMC Marketing Managers, Senior Accountants, Senior Civil Engineers, Site Supervisor HNK. Drop a Resume in Whatsapp. Cont: 7095778886, 8555890439, 9849277408, [WA-12869]

■ హన్మకొండ, వరంగల్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం: 12K-15K సంప్ర॥ 9703637320. [W-1170541]

■ గుమాస్తాలు 5 గురు కావలెను జీతం: 9000/- పద్మావతి ఫర్నీచర్ అండర్ బ్రిడ్జి రోడ్, శివనగర్, వరంగల్ లోకల్ వారికి ప్రాధాన్యత సంప్రదించండి డైరెక్ట్‌గా షాప్ దగ్గరికి. [W-785484]

■ Wanted (Full time / Part Time) Manager, MS-Office Fac, Multimedia Fac, Teaching Fac, Lab Instructor, Receptionist, Telecaller, Office Boy. Softech Computers, GMR Complex, One shopping Mall దగ్గర, Kishanpura, Hanamkonda. Resume తో వచ్చి మధుమిత Madam ని కలవండి. [W-785514]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000-20,000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 9000408325 [G-785738]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 8500/- సంపాదించుకోండి. వాట్సాప్ కాల్ చేయండి. 9573633520, 9059633520 [M-1190672]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-785739]

■ శ్రీ లక్ష్మీ హోంకేర్: HYDలో వృద్ధులకు పేషంట్లకు సేవ చేయుటకు బేబికేర్ ఇంటి /వంటపని స్త్రీ/పు కావలెను. జీతం: 16-18వేలు, రూం+ మీల్స్ ఫ్రీ. 9347148051 [G-550]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. జీ: 16K-18K, ఏజెంట్ కమిషన్ 6K. ఫోన్:9640528899, [H-793415]

WANTED TEACHERS

■ Experienced Teachers to Teach 6th to Inter and EAMCET. Maths, Physical Science, Biology, Oxford Tutorials & Spoken English. Cont: 6301134687. [W-785517]

4 లైన్ల క్లాసిఫైడ్ ప్రకటన 260/-రూ॥ అదనపు లైను 60/- రూ॥లు మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి
హన్మకొండ 9010144453
వరంగల్ 9705748198
నర్సంపేట 9010144453
జనగామ 9951602871
మహబూబాబాద్ 9010144453
జయశంకర్ భూపాలపల్లి 9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి


విజేందర్ (ఫైల్)

ఖానాపురం: చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన వరంగల్ జిల్లా ఖానాపురం మండలంలోని కొత్తూరులో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరుకు చెందిన రాదారపు విజేందర్(34) తన భార్యతో కలిసి గ్రామ శివారులోని వ్యవసాయ భూమి వద్దకు వెళ్లాడు. అక్కడే ఉన్న చింత చెట్టు కాయలు దులపడానికి చెట్టుపైకి ఎక్కాడు. కాయలు దులుపుతుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. గమనించిన భార్యతో పాటు సమీప రైతులు చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ విజేందర్ మృతి చెందాడు. మృతుడికి భార్య స్వాతి, ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ బూస రమఅశోక్‌యాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

న్యాయవాదిపై కేసు నమోదు

రఘునాథపల్లి: ఆర్టీఐ సమాచారం విషయంలో ఓ న్యాయవాది రెవెన్యూ అధికారులతో దురుసుగా ప్రవర్తించడంతో తహసీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ఎస్.వీరేందర్ శనివారం తెలిపారు. ఆర్టీఐ దరఖాస్తు పెట్టిన న్యాయవాది సాధిక్ అలీ శనివారం తహసీల్ కార్యాలయానికి వచ్చి సమాచారం ఇవ్వడంలో జాప్యంపై డిప్యూటీ తహసీల్దార్‌తో వాగ్వాదానికి దిగాడు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఎండీ.అన్వర్ సాధిక్ అలీని తన చాంబర్‌లోకి పిలిపించు కోగా అక్కడ కూడా దుర్భాషలాడి దురుసుగా ప్రవర్తించాడు. దీంతో దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించాడని సాధిక్ అలీపై చట్ట ప్రకారం చర్య తీసుకోవాలని తహసీల్దార్ తన సిబ్బందితో కలిసి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా ఆర్టీఐ దరఖాస్తు స్థితిని తెలుసుకునేందుకు డిప్యూటి తహసీల్దార్‌తో మాట్లాడుతుండగా తహసీల్దార్ తన చాంబర్‌లోకి పిలిచి దరఖాస్తు వాపస్ తీసుకోమని ఒత్తిడి చేశాడన్నారు. తాను అంగీకరించక పోవడంతో సిబ్బందితో దాడి చేసేందుకు యత్నించగా తప్పించుకొని జనగామ చేరుకున్నానని సాధిక్‌అలీ పేర్కొన్నారు. నిడిగొండ గ్రామపరిధిలోని 50 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు ఉండగా, రికార్డులు మార్చేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ధరణిలో పేర్ల మార్పిడి పేర తహసీల్దా ర్ అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.

గుడుంబా స్థావరాలపై దాడులు


బెల్లం, పటికను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

ఖానాపురం : మండలంలోని కొడ్తిమాటుతండాలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. తండాకు చెందిన గుగులోతు నరేష్ ఇంట్లో అక్రమంగా నిల్వచేసిన 5 లీటర్ల నాటుసారా, 180 కిలోల బెల్లం, 40 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్న నరేష్, లావుడ్యా కాంతమ్మ, నాజీతండాకు చెందిన ధరావత్ తిరుపతిలపై కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ ఎస్సై రాజేశ్వరి మాట్లాడుతూ గుడుంబా విక్రయాలు, తయారీ మానుకోవాలని హెచ్చరించారు. గుడుంబా తయారీకి పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు. నాటుసారాకు ఉపయోగించే బెల్లం, పటికను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముందు ఖానాపురంలోని శంకర్, వీరభద్ర వైన్‌షాపులను తనిఖీ చేశారు. బీరు బాటిళ్లలోని శాంపిల్స్‌ను సేకరించి వరంగల్‌లోని కెమికల్ ల్యాబ్‌కు తరలించారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ లింగేశ్వర్, సదానందం, కానిస్టేబుళ్లు వాజిద్, సర్ణలత పాల్గొన్నారు.

మాట్లాడుకుందామని పిలిచి..

- తమ్ముడిని చంపిన అన్న
- ఒంటిపై పెట్రోల్ పోసి.. బండరాయితో మోది హత్య
- ఆస్తి తగాదాలే కారణమంటున్న మృతుడి భార్య


శ్రీకాంత్ (ఫైల్)

ఖిలా వరంగల్ : ఆస్తి విషయంలో మాట్లాడుకుందామని ఓ అన్న.. తన సొంత తమ్ముడిని పిలిచి ఇంట్లోకి తీసుకెళ్లాడు. మాటల్లో పెట్టి కర్రలతో కొట్టి.. ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అనంతరం తలపై బండరాయితో మోది దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటన శనివారం సాయంత్రం 6 గంటలకు కరీమాబాద్ ఉర్సు ప్రతాప్‌నగర్‌లో చోటు చేసుకుంది. స్థానికులు, మృతుడి భార్య కథనం ప్రకారం..వరంగల్ ఉర్సు కరీమాబాద్ కురుమవాడ వెంకటేశ్వర హైస్కూల్ సమీప కాలనీలో గోవిందుల కొమ్మాలుకు ముగ్గురు కుమారులు శ్రీనివాస్, శ్రీకాంత్, శ్రీధర్ ఉన్నారు. ఇటీవల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందాడు. శ్రీధర్‌కు తన తమ్ముడు శ్రీకాంత్(35)తో కొంతకాలంగా ఇంటి స్థలం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ విషయమై శ్రీకాంత్ తన అన్న శ్రీధర్‌పై మిల్స్ కాలనీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు పలు మార్లు శ్రీధర్‌ను మందలించి వదిలేశారు. అన్న శ్రీధర్ అరాచకంతో భయాందోళనకు గురైన శ్రీకాంత్ భార్య రాణితో కలిసి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వలసవెళ్లాడు. అక్కడే తాపీమేస్త్రీగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం ఇంటి స్థలం విషయం మరోసారి మాట్లాడుకుందామంటూ శ్రీధర్ తన తమ్ముడు శ్రీకాంత్‌ను వరంగల్‌లోని తన ఇంటికి పిలిపించాడు. అన్న మాటలు నమ్మిన తమ్ముడు ఇంట్లోకి రాగానే బలమైన కర్రతో తీవ్రంగా కొట్టాడు. ఆ తర్వాత ఒంటిపై పెట్రోల్‌పోసి నిప్పంటించాడు. మంటలు తాళలేక రోడ్డుపై పరుగులు పెట్టాడు. శ్రీకాంత్ డ్రెయినేజీలో పడగానే అతడి తలపై శ్రీధర్ బండరాయి ఎత్తేసి హత్య చేశాడు. ఈ విషయం తెలిసిన వెంటనే మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ ముస్కు శ్రీనివాస్, ఎస్సై సాంబయ్య, క్లూస్ టీం బృందంతో ఏసీపీ బోనాల కిషన్ చేరుకున్నారు. శ్రీకాంత్ హత్య జరిగిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు సేకరించారు. ఆ తర్వాత మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు. నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. సమాచారం అందుకున్న మృతుడి భార్య రాణి ఘటన స్థలానికి చేరుకొని భర్త మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

ప్రాథమిక విచారణ..

కరీమాబాద్‌లో జరిగిన హత్య ఘటన వద్ద కర్ర, బండరాయి, పెట్రోల్ డబ్బాను గుర్తించామని పోలీసులు తెలిపారు. శ్రీకాంత్‌పై శ్రీధర్ కర్రతో మోది ఆ తర్వాత ఒంటిపై పెట్రోల్ పోసి బండరాయితో మోది హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించామని పేర్కొన్నారు.